


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 120 | ఆదివారం 28 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 120 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 SUNDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00


## జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష

- అభ్యంతరాల స్వీకరణ గడువు నేటితో ముగింపు
- రాష్ట్రవ్యాప్తంగా 927 అభ్యంతరాలు నమోదు
- డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు
- రాష్ట్రంలో 29కి పెరగనున్న మొత్తం జిల్లాల సంఖ్య



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్విభజనపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. గత నెల 27న ప్రభుత్వం జిల్లాల ఏర్పాటుపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ గడువు నేటితో ముగియడంతో, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు వచ్చాయి. ఈ అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. సమావేశంలో కొన్ని కీలక ప్రతిపాదనలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా రాజంపేటను కడపలో, రాయచోటిని మదనపల్లె జిల్లాలో, గూడూరును నెల్లూరు జిల్లాలో, పొదిలిని ప్రకాశం జిల్లాలో, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడం వంటి అంశాలపై కూడా చర్చించారు. అందిన అన్ని అభ్యంతరాలను సమీక్షించిన అనంతరం డిసెంబర్ 31న పునర్విభజనపై తుది నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, ఇటీవల ప్రకటించిన 3 కొత్త జిల్లాలతో కలిపి రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 29కి చేరనుంది.

**రాజధాని రైతు హఠాన్మరణం...**

**రైతు కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ఫోన్**

రాజధాని ప్రాంతంలో జరిగిన ఓ విషాద ఘటనలో మరణించిన రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, తుళ్లూరు మండలం మందడంలో ఎన్-8 రహదారి అంశంపై శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న దొండపాటి రామారావు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, శనివారం రామారావు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## 'సిక్త్ సెన్స్'తో న్యాయం.. సుప్రీంకోర్టు చొరవతో ప్రేమకథ సుఖాంతం!

న్యూఢిల్లీ: న్యాయస్థానాలు కేవలం చట్టాలు, సాక్ష్యాల ఆధారంగానే కాదు, కొన్నిసార్లు మానవ సంబంధాల లోతులను అర్థం చేసుకుని కూడా అసాధారణ తీర్పులు ఇస్తాయని సుప్రీంకోర్టు మరోసారి నిరూపించింది. రేప్ కేసులో కింది కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించిన ఓ వ్యక్తి కేసులో వినూత్నంగా స్పందించింది. తమ "సిక్త్ సెన్స్" చెప్పినట్టుగా వ్యవహరించి, నిందితుడు, బాధితురాలి మధ్య సయోధ్య కుదిర్చి, వారి పెళ్లికి మార్గం సుగమం చేసింది. వారు సంతోషంగా జీవిస్తున్నారని నిర్ధారించుకున్న తర్వాత, ఆ వ్యక్తిపై ఉన్న దోషి అనే ముద్రను, శిక్షను పూర్తిగా రద్దు చేసింది. రాజ్యాంగంలోని అధికరణ 142 కింద తమకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి సుప్రీంకోర్టు ఈ చరిత్రాత్మక తీర్పును వెలువరించింది.



**అపార్థంతో మొదలైన కేసు**

ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2015లో ఓ యువకుడు, యువతి సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారి, వారి మధ్య శారీరక సంబంధానికి దారితీసింది. అయితే, పెళ్లి విషయంలో ఆలస్యం జరగడంతో ఇద్దరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తాయి. పెళ్లి జరగదనే అభద్రతాభావానికి లోనైన ఆ యువతి, 2021లో యువకుడిపై రేప్ కేసు పెట్టింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై అత్యాచారం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు ఐపీసీ సెక్షన్లు 376 (రేప్), 376(2)(n) (ఒకే మహిళపై పదేపదే అత్యాచారం) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన ట్రయల్ కోర్టు, యువకుడిని దోషిగా తేల్చి పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ నిందితుడు హైకోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతో అతను సుప్రీంకోర్టును ఆశ్రయించాడు.

**సుప్రీంకోర్టు చొరవ.. పెళ్లితో శుభం కార్డు**

జస్టిస్ వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తులు, ఇది కేవలం చట్టపరమైన అంశం కాదని, ఇద్దరు వ్యక్తుల జీవితాలకు సంబంధించిన సున్నితమైన విషయమని గ్రహించారు. దీంతో వారు నిందితుడిని, ఫిర్యాదు చేసిన యువతిని, వారి కుటుంబ సభ్యులను కోర్టుకు పిలిపించి నేరుగా మాట్లాడారు. వారి సంభాషణల ద్వారా, వీరిద్దరినీ తిరిగి కలపవచ్చని న్యాయమూర్తులకు అనిపించింది. దీని గురించి ధర్మాసనం "వారిద్దరినీ తిరిగి కలపవచ్చని మా సిక్త్ సెన్స్ మాకు చెప్పింది" అని వ్యాఖ్యానించింది. పెళ్లి ఆలస్యం కావడం వల్లే యువతి అభద్రతకు గురై ఈ కేసు పెట్టిందని, వారి మధ్య ఉన్నది సహజీవన సంబంధమేనని కోర్టు అభిప్రాయపడింది. ఇరుపక్షాలు, వారి కుటుంబాలు పెళ్లికి అంగీకరించడంతో, వివాహం చేసుకునేందుకు వీలుగా నిందితుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు, ఈ ఏడాది జూలైలో వారిద్దరూ వివాహం చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత కేసు మళ్లీ విచారణకు రాగా, ఆ జంట ఇప్పుడు సంతోషకరమైన వైవాహిక జీవితం గడుపుతున్నారని వారి తరపు న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. దీంతో ధర్మాసనం పూర్తి సంతృప్తి వ్యక్తం చేసింది. "ఒక సహజీవన సంబంధం కేవలం అపార్థం కారణంగా నేరంగా మారింది. ఈ కేసులో సంపూర్ణ న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని అధికరణ 142 కింద మాకున్న ప్రత్యేక అధికారాలను వినియోగిస్తున్నాం" అని పేర్కొంటూ, ఆ వ్యక్తిపై ఉన్న రేప్ కేసును, కింది కోర్టు విధించిన పదేళ్ల శిక్షను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తీర్పు చెప్పింది. ఈ తీర్పుతో వారిపై ఉన్న అన్ని క్రిమినల్ ప్రొసీడింగ్స్ ముగిసిపోయాయి. సుప్రీంకోర్టు చొరవతో ఒక ప్రేమకథ సుఖాంతమైంది.

## ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా 'రెవెన్యూ క్లినిక్'లు.. భూ సమస్యలపై ఇక రాతపూర్వక హామీ!

- రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్: అర్జీదారులకు రసీదుతో పాటు రాతపూర్వక కార్యాచరణ పత్రం జారీ
- పార్వతీపురం మన్యం జిల్లాలో విజయవంతమైన మోడల్ : గడువు, బాధ్యుల వివరాలతో డిప్యూటీ కలెక్టర్ సంతకంతో హామీ పత్రం
- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజల ప్రదక్షిణలు ఆపడమే లక్ష్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి సత్ఫలితాలనిచ్చిన 'రెవెన్యూ క్లినిక్' విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కొత్త విధానం ప్రకారం, రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో 'ప్రత్యేక రెవెన్యూ డెస్క్' (రెవెన్యూ క్లినిక్) ఏర్పాటు చేస్తారు. ఇకపై భూ సమస్యలపై అర్జీ ఇవ్వడానికి వచ్చే పౌరులకు కేవలం రసీదు మాత్రమే కాకుండా, వారి సమస్యను ఎవరు, ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టంగా పేర్కొంటూ ఒక 'సర్టిఫైడ్ యాక్షన్ ప్లాన్' (కార్యాచరణ పత్రం) అందిస్తారు. ఈ పత్రంపై డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి సంతకం ఉంటుంది. దీంతో తమ పని పురోగతి గురించి తెలుసుకునేందుకు ప్రజలు పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి తమ జిల్లాలో అమలు చేస్తున్న 'రెవెన్యూ క్లినిక్' విధానం విజయవంతమైన తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానం ద్వారా అర్జీల పునరావృతం తగ్గడం, ప్రజల్లో నమ్మకం పెరగడం గమనించిన సీఎం చంద్రబాబు, దీనిని తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీసీఎల్ఏను ఆదేశించారు. ఈ నిర్ణయంపై కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "జిల్లాలో మేం ప్రవేశపెట్టిన విధానాన్ని ప్రభుత్వం గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా వినియోగిస్తున్నారు. అర్జీ నమోదు చేసిన వెంటనే, సమస్య పరిష్కారానికి పట్టే సమయం, బాధ్యతగల అధికారి వివరాలతో యాక్షన్ ప్లాన్ జనరేట్ అవుతుంది. అంతేకాకుండా, గడువు ముగిశాక ఐవీఆర్ఎస్ ద్వారా అర్జీదారునికి ఆటోమేటెడ్ కాల్ వెళ్లి, సమస్య పరిష్కారమైందో లేదో ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. ఈ నూతన విధానంతో రెవెన్యూ యంత్రాంగంలో జవాబుదారీతనం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

## సత్ప్రవర్తనతో కూడిన జీవితాన్ని అవలంభించాలి




రాయల్ జర్నలిజం (రేపల్లె), డిసెంబర్ 27: రిమాండ్ ఖైదీలు సత్ప్రవర్తనతో కూడిన జీవితాన్ని అవలంభించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్‌పీడీ వెన్నెల అన్నారు. పట్టణంలోని సబ్‌జైల్‌ను శనివారం ఆమె సందర్శించి సబ్‌జైలులో రిమాండ్ ఖైదీలకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. క్షణికావేశంలో చేసిన చిన్నపాటి తప్పులు తమతో పాటు తమ కుటుంబాన్ని సైతం రోడ్డుపాలు చేస్తాయని చెప్పారు. ఇక నుంచైనా తమ జీవితంలో ఎటువంటి తప్పులకు చోటునివ్వరాదన్నారు. విరామ సమయంలో యెగ, ధ్యానం చేయటంతో పాటు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. సైబ్‌జైల్‌కి వచ్చే రిమాండ్ ఖైదీలకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలు, గదులు, ఆహార సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో సబ్‌జైల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు: మల్లికార్జున ఖర్గే

- ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి
- ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని వ్యాఖ్య



న్యూఢిల్లీ : కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆరోపించారు. దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.

# ఈ కె వై సి పెండింగ్ లేకుండా చూడాలి

- నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- తల్లికి వందనం వంద శాతం పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



**రాయల్ జర్నలిజం (బాపట్ల),డిశంబర్ 27 :**
పురోగతి లో ఉన్న గ్రామ,వార్డు సచివాలయాలు భవనాలు 2026 జనవరి 31 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ మినీ వి సి హాల్ నందు గ్రామ,వార్డు సచివాలయ భవనాల నిర్మాణాల పనులు, ఈ కె వై సి,ఏ పి సేవ పేమెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి బాల బాలికలు,టీచర్లు పాఠశాలలకు హాజరు,యం ఈ ఓ లు పాఠశాల తనిఖీ, యం బి యు,మధ్యాహ్నం భోజనం,తల్లికి వందనం,వివిధ అంశాలపై యం పి డి ఓ లు, 1, 2 యం ఈ ఓ లు గ్రామ వార్డు సచివాలయాల అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతి లో ఉన్న గ్రామ,వార్డు సచివాలయాలు భవనాల నిర్మాణాల పనులు 2026 జనవరి 31 కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కె వై సి,ఏ పి సేవ పేమెంట్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పదవీ విరమణ చేసే చివరి రోజు వరకు కూడా ఉద్యోగ బాధ్యతలు బాధ్యతంగా కష్టపడి నిర్వహించాలన్నారు.టీచర్లు, బాల బాలికలు వంద శాతం పాఠశాలలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు రోజులు తనిఖీ చేయాలన్నారు. రోజు వారీ లక్ష్యాలను ఆ వారంలో నే పూర్తి చేయాలని, అదేవిధంగా తల్లికి వందనం పథకం ఇంకా జిల్లాలో కొందరి రాలేదని,ఏ కారణం చేత తల్లికి వందనం రాలేదని పరిశీలించి తల్లికి వందనం సంబంధించి వంద శాతం పూర్తి చేయాలని ఎంఈఓ లను ఆదేశించారు, వ్యక్తిగత కారణాలవల్ల చేయవలసిన పనుల చేయకుండా పెండింగ్ లో పెట్టితే అలాంటి వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వి సి హాల్ నుండి డియల్ డి ఓ.విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, డిప్యూటీ డి ఈ ఓ లు, పంచాయతీ రాజ్ ఈ ఈ. తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను భద్రంగా ఉంచాలి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 27 :**
ఈవీఎం గోదాములను భద్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఈవీఎం గోదాముల త్రైమాసిక పరిశీలనలో భాగంగా కలెక్టర్ శనివారం స్థానిక ఈవీఎం గోదాములను పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాములను తెరిచి ఈవీఎం యంత్రాలు, వి.వి.పాట్స్ ను ఆయన పరిశీలించారు. గోదాములకు వేసిన తాళాలు , భద్రత, సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. ఈవీఎం గోదాముల భద్రతపై ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరించి తనిఖీలు చేయాల్సి ఉందన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం ఉండరాదన్నారు. విధులలో ఉన్న పోలీసుల కొరకు గోదాముకు వెలుపలవైపు గదిని, మరుగుదొడ్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డిఓ పి గ్లోరియా, ఎన్నికల విభాగం, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీలు దోహదం

**రాయల్ జర్నలిజం (వేమూరు), డిసెంబర్ 27:**
పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. శనివారం వేమూరు 6వ అంగన్వాడీ కేంద్రంలో బాల్య ఆరంభ పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాన్ని సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ అమృతవాణి మాట్లాడుతూ తల్లిదండ్రులకు శారీరక అభివృద్ధి సామాజిక భావోద్వేగా సృజనాత్మకత మరియు నైతిక అభివృద్ధితో సహా అవగాహన కల్పించారన్నారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన మెటీరియల్ అంతా అభివృద్ధిల వారీగా ప్రదర్శించి ఏ మెటీరియల్ ఏ అభివృద్ధికి ఉపయోగపడతాయో వివరించారు. అంగన్వాడీలు పిల్లలు పూర్తిచేసిన వర్క్ బుక్ లను తల్లిదండ్రులకు చూపించి కథలు ఆటలు పాటలు తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. తల్లిదండ్రులకు పిల్లలకు కలిపి ఆటలు నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో



ఉన్న పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త అమల, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 27:**
ఆంధ్ర రాష్ట్ర మాజీ ఉపసభాపతి మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి పర్యటనకు బయలుదేరుతున్న సందర్భంగా బాపట్ల పట్టణం 10వ వార్డు పార్టీ నాయకులు ఘనంగా ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేయించి, కోన రఘుపతిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, ప్రజాసేవకు అంకితభావం అభినందనీయమని నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. కోన రఘుపతి మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం మరింత కృషి చేస్తానని, వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నన్నం వెంకటేశ్వర్లు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పుసులూరి వీర రాజశేఖర్, దుగ్గిపోగు సామేలు, అత్తింటి ప్రభుదాస్, సంధి రెడ్డి వెంకట్ రెడ్డి, జెన్నిపోగు నెహెమ్యా, పులి బజ్జి, మరియదాసు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# యాత్రికుల భద్రతకు ముఖ్య ప్రాధాన్యత

**రిసార్ట్స్, రెస్టారెంట్లలో లిక్కర్ పార్టీలకు అనుమతి లేదు**
**అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే చట్టపరమైన చర్యలు**
**అతిథులుగా వచ్చే యాత్రికుల భద్రత బాధ్యత నిర్వాహకులదే**
**రాత్రి సమయాల్లో బీచ్ ఏరియాలలో ఎవరు ఉండకూడదు: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్**




**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 27:**
నూతన సంవత్సరం, ఇతర వేడుకల సందర్భంగా రిసార్ట్స్, రెస్టారెంట్లు, హోటళ్లలో ఏవైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. లిక్కర్ పార్టీలకు అనుమతి లేదని, అటువంటివి ఎవరైనా నిర్వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. చట్ట వ్యతిరేకంగా ఏవైనా కార్యక్రమాలు చేపడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో బాపట్ల జిల్లా పరిధిలోని ప్రధానంగా సూర్యలంక, పాండురంగాపురం, వాడరేవు, రామాపురం బీచ్‌లు తదితర ముఖ్య ప్రదేశాలలో ఉన్న రిసార్ట్స్, హోటల్ నిర్వాహకులతో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాకు విశాలమైన సముద్ర తీరం ఉందన్నారు. జిల్లాలో సుమారు 60 రిసార్ట్స్, హోటల్ లు ఉన్నాయని, ఇవి మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతాలకు చుట్టుపక్క జిల్లాలతో పాటు తెలంగాణ వంటి ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. ప్రభుత్వం కూడా బాపట్ల జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా పరంగా ముందుకు వెళ్తోందన్నారు. సూర్యలంక సముద్ర తీరాన్ని మరింత పర్యాటక సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇటీవల ప్రభుత్వం నిధులను కూడా విడుదల చేయడం జరిగింద న్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందడంలో రిసార్ట్స్, హోటల్ నిర్వాహకులు కూడా భాగస్వాములు కావాలని, జిల్లాకు పర్యాటకంగా రాష్ట్రంలో మంచి పేరు రావాలనేదే ముఖ్య ఉద్దేశమన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న బాపట్ల జిల్లాకు యాత్రికులు కుటుంబ సమేతంగా, స్నేహితులతో, బంధువులతో వచ్చి ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఇక్కడి పరిస్థితులు ఉండాలన్నారు. ఆ దిశగా రక్షణ పరమైన భద్రతా చర్యలను చేపడుతున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాలలో జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఇక్కడ జరగడా నికి వీలులేదని, యాత్రికులకు మంచి వాతావరణం కల్పించాలన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో ఉన్న హోటళ్లు, రిసార్ట్స్, రెస్టారెంట్ నిర్వాహకులు నూతన సంవత్సరం, ఇతర సందర్భాలలో కార్యక్రమాలు నిర్వహించేందుకు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని తెలిపారు. లిక్కర్ పార్టీలు నిర్వహించరాదని, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్ర మాలు నిర్వహిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులు ఏ రిసార్ట్స్ లేదా హోటళ్లలో బస చేస్తారో, సంబంధిత నిర్వాహకులే వారి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో ఎలా ఉండాలి, చేయవలసినవి, చేయకూడని పనులు, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు వంటి వివరాలతో కూడిన బోర్డులను యాత్రికులకు కనిపించే విధంగా రిసెప్షన్ వద్ద, డైనింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ఈత కొట్టేందుకు యాత్రికులు ఇష్టపడుతూ ఉంటారని, యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాటి వద్ద తప్పనిసరిగా గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాత్రికులు రాత్రి సమయాలలో ఒంటరిగా సముద్రంలోకి వెళ్లరాదని తెలియజేయాలన్నారు.మైనర్లు మాత్రమే వచ్చి రిసార్ట్స్, రెస్టారెంట్లు, హోటళ్లలో రూములు కోరితే వారికి ఇవ్వవద్దని సూచించారు. డిసెంబర్ 31 రాత్రి నుండి సంక్రాంతి పండుగ ముగిసే వరకు, ఆ తర్వాత కూడా సముద్ర తీర ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి వీలు లేదన్నారు.



రిసార్ట్స్, హోటళ్లు, రెస్టారెంట్ల పరిధిలో గానీ, వారు ఆతిథ్యం ఇచ్చిన వ్యక్తులు గానీ ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్బీ సీఐ జి. నారాయణ, బాపట్ల రూరల్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, చీరాల రూరల్ సర్కిల్ సీఐ పి. శేషగిరి, బాపట్ల జిల్లా పరిధిలోని సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న రిసార్ట్స్, హోటల్ యజమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి



**రాయల్ జర్నలిజం (కర్లపాలెం), డిసెంబర్ 27**
రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతులలో వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హుస్సేన్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం,నేచురల్ ఫామింగ్ పై వి ఏ ఏ లు,వి ఓ ఏ లకు మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల నెలలోని సూక్ష్మజీవులు జీవ వైవిధ్యం వృద్ధి చెందుతాయన్నారు. తద్వారా వ్యవసాయంలో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఖర్చులు తగ్గి భూమి కూడా సారవంతంగా ఉంటుందన్నారు.ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శ రైతులు మోహిద్దీన్ బేగ్,శ్రీనివాసరావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుమంత్ కుమార్ ,ఏ పి ఎం శ్రీనివాసులు,మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, నాచురల్ ఫామింగ్ లక్ష్మీప్రసన్న, విస్తరణాధికారి భాగ్యలక్ష్మి, యూనిట్ ఇంచార్జి మన్నెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



రాయల్ జర్నలిజం (రేపల్లె), డిసెంబర్ 27:
ఏపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కొక్కిలిగడ్డ నరేష్, ఉపాధ్యక్షులుగా పి.ముద్దుల కృష్ణయ్య, బి.పావనకుమారి, ఎన్ఆర్కే దేవి, ప్రధాన కార్యదర్శిగా వెంకట రత్నం, కార్యదర్శులుగా ఎల్ రత్తయ్య, కె వెంకటేశ్వరరావు, కె.శ్రీలత, ఏ.ఉమామహేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లుగా ఉప్పాల కాసులు, ఆర్ రామారావు, షేక్ గౌసియా, డి.రమేష్ బాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్గా టి.రాజేష్, కె.నాంచారయ్య, ఆర్ కృష్ణచైతన్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు అధికారిగా సిహెచ్ శ్రీనివాస్ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకుడిగా పీడీ సోషలిజం వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ 12వపీఆర్సి కమిషన్ ప్రకటించి 30శాతం మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్ డీ.ఏలు వెంటనే మంజూరు చేయాలని, గత రెండు సంవత్సరాలుగా బకాయి ఉన్న సరెండర్ లీవు బిల్లులు, జడ్పీపిఎఫ్ రుణాలు, గత విద్యా సంవత్సరం స్పాట్ వేల్యూయేషన్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీ టీచర్స్ ఫెడరేషన్ రేపల్లె మండల శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు సమస్యలపై నిరంతరం పనిచేయటం జరుగుతుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వై.సురేష్, సిహెచ్ రాజారత్నం, జిల్లా వాఖ ఉపాధ్యక్షుడు దోవా రవి, రాష్ట్ర కౌన్సిలర్ తేలప్రోలు శ్రీనివాసరావు, ఎం.హరిప్రసాద్, జొన్నలగడ్డ సుబ్బారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి విముక్తి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 27:**
యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఇండియన్ యోగా ఫెడరేషన్, ఏపీ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లెల్లమూడి గ్రామం జిల్లెల్లమూడి అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన 44వ జాతీయ యోగాసనాల ఛాంపియన్ షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ శనివారం ప్రారంభించారు. యోగాసనాల పోటీల ప్రారంభ సూచికగా జ్యోతి వెలిగించారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీల సందర్భంగా రూపొందించిన సావనీర్ ను కలెక్టర్ విడుదల చేశారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన యోగా మన దేశానిదే కావడం మనకు గర్వకారణం అన్నారు. ధ్యానంతో మనసు నెమ్మదిగా ఉంటుందన్నారు. అలాగే మన శరీరం శక్తిని పునరుద్ధరించుకుంటుందన్నారు. మానసికస్థైర్యం, వ్యక్తిత్వం మెరుగుపడుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యం యోగాతో సాధ్యమన్నారు. సాధారణ జీవనం ప్రశాంతంగా సాగడానికి యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. గడిచిన పదహారేళ్లుగా యోగాసనాలు చేయడమే నా ఆరోగ్యానికి రహస్యమన్నారు. ఇటీవల సంభవించిన తుపాను సమయంలో జిల్లాకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడంలో నిద్రాహారాలు మాని క్షేత్ర పరిశీలన, ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్షలు, సమావేశాలతో ఎంతో ఒత్తిడికి గురయ్యానన్నారు. ఆ సమయంలో యోగాతోనే మానసిక ఒత్తిడి నుంచి సున్నితంగా బయటికి వచ్చానని తన అనుభవాలను చెప్పుకొచ్చారు. క్రీడల్లోనూ వెళ్లడానికి ఎంతో బాగుందన్నారు. యోగాతో వెన్నెముక బలం పొందుతుందని మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులన్నీ తొలగిపోతాయని వివరించారు. యోగాతో నూతన వస్తుందన్నారు. యువతకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పలు సూచనలు చేశారు. జాతీయస్థాయి పోటీలకు 16 రాష్ట్రాల నుంచి 617 మంది పాల్గొనడం అభినందనీయం అన్నారు. జాతీయస్థాయి పోటీలు బాపట్ల జిల్లాలో జరగడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఏపీ యోగ అసోసియేషన్ చైర్మన్ వై హరినాథరెడ్డి, ఇండియా యోగ అసోసియేషన్ చైర్మన్ బిజీ పురోహిత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మృణాల్ చక్రవర్తి, కె కృష్ణదేవరాయలు, అల్లాడి రవికుమార్, కె గౌడ, విశ్వజనని పరిషత్ చైర్మన్ దినకర్, రామకృష్ణారావు బి వి ఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ బీజేపీ గూటికి చేరడంపై సంకేతాలు ఇస్తున్న రాజా సింగ్!



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యే రాజాసింగ్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. గోషామహాల్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ .. తరచు వివాదాస్పద, సంచలన వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. ఆ పార్టీకి రాజీనామా చేసి దూరంగా ఉన్న రాజాసింగ్ తాజాగా మళ్లీ సొంతగూటికి అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇవాళ కాకపోతే రేపైనా తాను సొంతింటికి వెళ్లే అవకాశం ఉందంటూ తిరిగి బీజేపీలో చేరే సంకేతాలను రాజాసింగ్ ఇచ్చారు. ఇదే సందర్భంగా పార్టీ పెద్దలపై కూడా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. ఒక కుటుంబంలోని నలుగురు అన్నదమ్ముల్లో గొడవ జరిగి ఒకరు ఇంటి నుంచి వెళ్లిపోయినా మళ్లీ ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందని అలాగే తాను కూడా ఇవాళ కాకపోతే రేపైనా సొంత ఇంటికి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనని అన్నారు. బీజేపీకి తాను నిజమైన సైనికుడినని చెప్పుకున్న రాజాసింగ్.. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు ఆహ్వానించిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తెలిపారు. ఇంతకు ముందు కూడా ఇదే విధంగా అభ్యర్థన చేశానని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా దానికి కట్టుబడి ఉన్నానని, అయితే అసెంబ్లీలో, బయట స్వేచ్ఛ ఇవ్వాలని కోరతానని చెప్పారు. పార్టీ ప్రజాప్రతినిధులకు స్వేచ్ఛ ఇస్తేనే భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి రావడం సాధ్యమవుతుందన్నారు. తమకు స్వేచ్ఛ లభించిన తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో ఎలా రాజకీయ పోరాటం చేస్తామో అందరికీ చూపిస్తామని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఇటీవల పార్టీ అగ్రనేతలతో ఆయన భేటీ అయ్యారని, త్వరలో ఆయన మళ్లీ కాషాయ కండువా కప్పుకునే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతున్న తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

# డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి... 2017లోని ఆధారాలు ఏమయ్యాయి?: బండి సంజయ్ ప్రశ్న

**నూతన సంవత్సరం, పండుగ సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్న**
**డ్రగ్స్ నిర్మూలనకు అకుల్ సబర్వాల్ వంటి అధికారి అవసరమన్న బండి సంజయ్**
**2017 కేసు నాటి ఆధారాలను సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ**

హైదరాబాద్: డ్రగ్స్ కేసుల నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కేసు విచారణ ఎంతవరకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ కేసుపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన డ్రగ్స్ కేసులపై స్పందించారు. 2017 నాటి కేసు దర్యాప్తులో సినిమా ప్రముఖులు, మరికొందరు ప్రముఖుల పేర్లు వినవచ్చాయని ఆయన గుర్తు చేశారు. నాడు వారిని విచారించినప్పుడు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా వినవచ్చాయని అన్నారు. ఇందుకు సంబంధించి ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే వాస్తవాలు బహిర్గతం కాకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్... అకున్ సబర్వాల్ను హఠాత్తుగా బదిలీ చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఈ ఆధారాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని కోర్టు ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు.ఆధారాలను, వీడియో, ఆడియో స్టేట్మెంట్ రికార్డులను నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని, ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన సంవత్సరం, పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. జీరో డ్రగ్స్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది లంచాలకు మరిగి డ్రగ్స్ వ్యాపారులతో రాజీపడ్డారనే విశ్వసనీయ సమాచారం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. డ్రగ్స్ను నిర్మూలించాలనుకుంటే అకున్ సబర్వాల్ లాంటి




సమర్థులైన అధికారులకు దర్యాప్తును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో ఒకసారి చర్యలు తీసుకున్నంత మాత్రాన, తీసుకుంటామని చెప్పినంత మాత్రాన డ్రగ్స్ నిర్మూలన జరగదని అన్నారు. డ్రగ్స్ కేసులో పారదర్శక, వేగవంతమైన విచారణను డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# 'దండోరా' సినిమాపై మంత్రి కోమటిరెడ్డి స్పందన



హైదరాబాద్: శివాజీ, నవదీప్, నందు, బింధు మాధవి కీలక పాత్రల్లో నటించిన సినిమా 'దండోరా' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే, సామాజిక అంశాలపై ఆధారపడిన కథతో ఆసక్తిని రేపిన ఈ సినిమా... విడుదలైన తర్వాత కూడా అదే స్థాయిలో పాజిటివ్ టాక్ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం, సహజమైన పాత్రలు, భావోద్వేగాలను తాకే కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి.థియేటర్లలో స్పందన పెరుగుతున్న కొద్దీ, రోజురోజుకూ ఈ సినిమా ప్రదర్శితమవుతున్న స్క్రీన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. మొదటి షో నుంచే మంచి వసూళ్లు రాబడుతూ దూసుకెళుతోంది.ఇదిలా ఉండగా, తాజాగా తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని వీక్షించారు. సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలంగాణ మట్టిలో పుట్టిన కథగా 'దండోరా' తనను ఎంతో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ జీవనశైలిని, ఇక్కడి మనుషుల మధ్య ఉన్న సూక్ష్మమైన సంబంధాలను చాలా సహజంగా చూపించారని ప్రశంసించారు. మన చుట్టూ జరుగుతున్నా, చాలాసార్లు పట్టించుకోని ఒక సామాజిక సమస్యను ఈ సినిమా సున్నితంగా ప్రశ్నిస్తుందని, ప్రేక్షకులను ఆలోచించేలా చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. వినోదంతో పాటు విలువైన సందేశాన్ని అందించడంలో 'దండోరా' పూర్తిగా విజయవంతమైందని అన్నారు. 'బలగం' సినిమా తర్వాత అదే స్థాయిలో హృదయాన్ని తాకిన చిత్రంగా 'దండోరా'ను కోమటిరెడ్డి అభివర్ణించారు. ఈ సినిమా ద్వారా తెలంగాణ సంస్కృతి, భావోద్వేగాలు మరోసారి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాయని పేర్కొన్నారు. మంచి సందేశంతో కూడిన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన 'దండోరా' టీమ్కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# పంచాయతీలు ఇచ్చిన జోష్.. మున్సిపల్ ఎన్నికలకు రేవంత్ సిద్ధం.. ఎప్పుడంటే!




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇటీవల పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన జోష్ తో ఉన్న అధికార కాంగ్రెస్ తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు పావులు కదుపుతోంది. ఫిబ్రవరి రెండో వారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. దీనికోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని భావిస్తున్న ప్రభుత్వం, ఇప్పటికే ఎన్నికల కమిషన్ కు సంకేతాలు పంపింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మునిసిపాలిటీలు, 9 కార్పొరేషన్ల గడువు ఈ ఏడాది జనవరి నెలలోనే ముగిసింది .ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి మరోవైపు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో ముగుస్తుంది. ఈ క్రమంలో గడువు తీరిన, గడువు తీరనున్న అన్ని స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్, ఈ క్రమంలోనే ఓఆర్ఆర్ పరిధిలోని 27 మునిసిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది..ఇక ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో జిహెచ్ఎంసి తో పాటు మొత్తం 8 మున్సిపల్ కార్పొరేషన్లు, 125 మునిసిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే గడువు ఉన్న కొన్నిచోట్ల ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చే అవకాశం కూడా ఉన్నట్టు తెలుస్తోంది.ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. పంచాయతీ ఎన్నికలలో ప్రజల తీర్పుతో, మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో కూడా విజయ కేతనాన్ని ఎగురవేయాలని, క్షేత్రస్థాయిలో తమ బలాన్ని నిరూపించుకోవాలని ఆలోచనలో కాంగ్రెస్ సర్కారు ఉంది.

# కవలలు నిద్రలో ఉండగానే భారీ శబ్దం.. ఏసీ పేలుడుతో మంటలు.. హైదరాబాద్లో హృదయ విదారక విషాదం

హైదరాబాద్ కాచిగూడలో జరిగిన ఘోర ప్రమాదం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. ఇంట్లో నిద్రిస్తున్న కవల చిన్నారులు ఏసీ పేలుడుతో చెలరేగిన మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. కళ్లముందే తమ పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల ఆవేదన అందరినీ కన్నీళ్లు పెట్టించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కాచిగూడ సుందర్నగర్ కాలనీకి చెందిన సయ్యద్ సైఫుద్దీన్ ఖాద్రీ తన కుటుంబంతో అక్కడ నివాసం ఉంటున్నారు. ఆయనకు నలుగురు పిల్లలు ఉండగా, వారిలో ఇద్దరు కవలలు. శుక్రవారం సాయంత్రం కుటుంబ సభ్యులు పిల్లలను ఇంట్లో పడుకోబెట్టి బయట మాట్లాడుకుంటూ ఉండగా, ఇంట్లో ఉన్న ఎయిర్ కండీషనర్ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయింది. వెంటనే ఇంట్లో మంటలు చెలరేగాయి.పేలుడు శబ్దం విన్న కుటుంబ సభ్యులు భయంతో మంటలను అదుపు చేస్తూ ఇంట్లోకి వెళ్లి చూడగా, నిద్రలో ఉన్న కవల పిల్లలు తీవ్రంగా కాలిన గాయాలతో అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఒక చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో చిన్నారికి 95 శాతం వరకు కాలిన గాయాలు ఉండటంతో అత్యవసర చికిత్స అందించారు.వైద్యులు ఎంత ప్రయత్నించినా, కొద్దిసేపటికే ఆ చిన్నారి కూడా చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. కొన్ని గంటల వ్యవధిలోనే అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఇద్దరు పిల్లలను కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. తల్లిదండ్రుల రోదనలు అక్కడున్నవారిని కంటతడి పెట్టించాయి. ఈ విషాద ఘటన కాచిగూడ ప్రాంతమంతటా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.





# ఆ రెండు రైల్వే స్టేషన్‌లకు మహర్దశ.. కొత్తగా రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జి, రూ.350 కోట్లతో



కర్నూలు: జిల్లాలో రూ.350 కోట్లతో దాదాపు పది కిలోమీటర్ల పొడవైన రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జి నిర్మాణం జరగనుంది. చిప్పగిరి మండలంలో మల్లప్పగేట్ నుంచి గుంతకల్లు తూర్పు రైల్వేస్టేషన్ వరకు నిర్మించనున్న ఈ ఫ్లై ఓవర్, బళ్లారి-డోన్ మధ్య రైలు ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. గుంతకల్లు స్టేషన్‌లోకి రైళ్ల రాకపోకల్లో జాప్యాన్ని తగ్గించి, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.కర్నూలు, అనంతపురం జిల్లాలకు సంబంధించి మరో రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జి నిర్మాణానికి లైన్ క్లియర్ అయ్యింది. రూ.350 కోట్లతో దాదాపు పది కిలోమీటర్ల పొడవైన రైల్ ఓవర్ రైల్ నిర్మాణం జరగనుంది. చిప్పగిరి మండలంలో మల్లప్పగేట్ నుంచి గుంతకల్లు తూర్పు రైల్వేస్టేషన్ వరకు నిర్మాణం చేయనున్నారు. ఈ రైల్ ఓవర్ రైల్ ఫ్లై ఓవర్ నిర్మాణంతో బళ్లారి-డోన్ మధ్య రైలు ప్రయాణం సులభతరం అవుతుంది. ఈ ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.350 కోట్లు మంజూరు చేసింది. ఈ ఫైవంతెన సుమారు పది కిలోమీటర్ల పొడవు ఉంటుంది. దీని నిర్మాణం పూర్తయితే, బళ్లారి, డోన్ మధ్య రైలు ప్రయాణం చాలా సులభం అవుతుంది. అంతేకాకుండా, గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించే రైళ్లకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఈ పైవంతెన నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి.గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకల్లో జాప్యాన్ని తగ్గించేందుకు పైవంతెన ప్లాన్ చేశారు. ప్రస్తుతం బళ్లారి, ఆదోని, డోన్, గుత్తి మార్గాల నుంచి వచ్చే రైళ్లు, గూడ్సులు ఒకే మార్గం నుంచి స్టేషన్‌లోకి రావాల్సి వస్తోంది. దీనివల్ల తీవ్రమైన ఆలస్యం జరుగుతోంది. ఈ రైల్ ఓవర్ రైల్ పైవంతెన నిర్మాణం పూర్తయితే, బళ్లారి, ఆదోని, డోన్ మార్గాల నుంచి వచ్చే కొన్ని రైళ్లు, గూడ్సులు స్టేషన్‌లో ఆగకుండా నేరుగా వెళ్లే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో ఇలాంటి వంతెనను ఇప్పటికే తిరుపతి జిల్లా గూడూరులో నిర్మించారు. మరొకటి విజయవాడలో నిర్మాణ దశలో ఉంది. ఇప్పుడు చిప్పగిరి గుంతకల్లు మధ్యలో నిర్మిస్తే ఇది మూడవ పైవంతెన అవుతుంది. ఈ నిర్మాణంతో రైళ్ల రాకపోకలు సులభతరం అవుతాయని భావిస్తున్నారు.దేశంలోని ప్రధాన నగరాల నుంచి రోజూ గుంతకల్లు రైల్వే జంక్షన్‌కు 58 ఎక్స్‌ప్రెస్, సూపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 100కుపైగా గూడ్సు రైళ్లు కూడా వస్తుంటాయి. అయితే స్టేషన్‌లో ఏడు ప్లాట్‌ఫారాలు మాత్రమే ఉండటంతో.. గూడ్సులు స్టేషన్‌లో నిలిచిపోవడం వల్ల ప్లాట్‌ఫారాలు ఖాళీగా ఉండటం లేదు. గూడ్సులు స్టేషన్‌లోకి రావడం వల్ల ప్లాట్‌ఫారాలు ఖాళీలేక రైళ్లను స్టేషన్ బయట గంటల తరబడి నిలపాల్సి వస్తోంది. ఫలితంగా ఆలస్యం కావడమేకాక రైళ్లలో తరచూ చోరీలు జరుగుతున్నాయి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా, రైల్వే ఇంజినీర్లు బైపాస్ రైల్వే మార్గాలు, రైల్ ఓవర్ రైల్ వంతెనల నిర్మాణాన్ని సూచిస్తూ నివేదికలు సమర్పించారు. ఈ నిర్మాణాల వల్ల ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రయాణికుల ఇబ్బందులు తీరుతాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఆ దిశగా అడుగులుపడుతున్నాయి.

# ట్రాఫిక్ పోలీసులు లేరని లైట్ తీసుకుంటున్నారా..




అమరావతి :ఇకపై ట్రాఫిక్ పోలీసుల కళ్లుగప్పి తప్పించుకోవడం కష్టమే. అనకాపల్లిలో కొత్త టెక్నాలజీతో నిబంధనలు ఉల్లంఘించేవారికి చుక్కలు చూపిస్తున్నారు. సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ లేకపోవడం, ట్రిపుల్ రైడింగ్ వంటి వాటిపై ఏఎన్‌పీఆర్ కెమెరాలు నిఘా పెట్టాయి. ఈ కెమెరాలు ఆటోమెటిక్‌గా జరిమానాలు విధిస్తాయి. పోలీసుల భయం లేకుండా తిరిగేవారికి ఇక గట్టిగానే చలాన్లు పడనున్నాయి. ట్రాఫిక్ పోలీసులు లేరని లైట్ తీసుకుంటే జరిమానాల మోత మోగుతుంది.ఏపీలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. హెల్మెట్ లేని వాళ్లు, సిగ్నల్ జంప్, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్, ఆర్సీ లేకపోవడం ఇలా నిబంధనలు ఉల్లంఘిస్తే చలానాలు పడతాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర పోలీసులు వాహనాలను తనిఖీ చేసి ఈ జరిమానాలు విధిస్తుంటారు. అయితే కొందరు మాత్రం ట్రాఫిక్ పోలీసుల్ని గమనించి వారి నుంచి తప్పించుకుని వేర్వేరు మార్గాల్లో వెళ్లిపోతుంటారు. ట్రాఫిక్ పోలీసులు లేరు కదా అని కూడా కొందరు నిబంధనలు ఉల్లంఘిస్తుంటారు. అయితే ఇకపై అలాంటివి కుదరవు.. హమ్మయ్యా.. ఇక పోలీసుల నుంచి తప్పించుకున్నామనుకుంటే అడ్డంగా బుక్కైపోతారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినవారిపై జరిమానాల మోత మోగుతోంది. పోలీసులు టెక్నాలజీతో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు చెక్ పెడుతున్నారు. అనకాపల్లి జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేవారిపై కొరడా ఝుళిపిస్తున్నారు. సిగ్నల్స్ జంప్ జంపింగ్, ముగ్గురు ఒకే బైక్‌పై వెళ్లడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, నోపార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడం, ఆటోల్లో ఎక్కువ మందిని ఎక్కించడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు చెక్ పెడుతున్నారు. సరికొత్తగా ఏఎన్‌పీఆర్ (ఆటోమెటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్) కెమెరాలను ఉపయోగిస్తున్నారు. ఈ కెమెరాలు నిబంధనలు పాటించని వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించి, ఆటోమెటిక్‌గా జరిమానాలు విధిస్తాయి. ఈ ప్రక్రియ మూడు రోజుల నుంచి అమల్లోకి వచ్చింది.ఇంతకుముందు ట్రాఫిక్ పోలీసులు కూడళ్లలో ఉండి నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి జరిమానాలు విధించేవారు. అయితే పోలీసుల సంఖ్య తక్కువగా ఉండటంతో వాహనదారులు దీనిని ఒక అవకాశంగా తీసుకునేవారు. ఇప్పుడు ఏఎన్‌పీఆర్ కెమెరాల సహాయంతో, పోలీసులు లేని చోట కూడా నిబంధనలు పాటించని వారిని సులభంగా గుర్తించవచ్చు. అనకాపల్లిలోని నెహ్రూచౌక్ దగ్గర ఏడు, కొత్తూరు కూడలి దగ్గర నేషనల్ హైవే దగ్గర ఏడు ఏఎన్‌పీఆర్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు వాహనాల నంబర్ ప్లేట్లను స్కాన్ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై ఆటోమెటిక్‌గా జరిమానాలు విధిస్తాయి. ఈ కొత్త విధానం అనకాపల్లిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఈ కెమెరాలు నిబంధనలు పాటించని వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తిస్తాయి. వెంటనే వాహనాల నంబర్ ఆధారంగా జరిమానా విధిస్తారు.అనకాపల్లిలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా నిబంధనలు పాటించని వాహనాలకు జరిమానాలు విధిస్తున్నారు. మూడు రోజుల క్రితం నుంచి ఈ నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఎస్పీ ఆదేశాల మేరకు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి, వాహనదారులు నిబంధనలు పాటించి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏపీలో భూ సమస్యలకు పరిష్కారం.. కొత్తగా రెవెన్యూ క్లినిక్‌లు.. ఒక్క రోజులోనే

రైతుల భూసమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే జిల్లాలో విజయవంతమైన రెవెన్యూ క్లినిక్‌లను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసే ఈ క్లినిక్‌లు, సోమవారం గ్రీవెన్స్ డేలో భాగంగా ప్రజల అర్జీలను స్వీకరించి, పారదర్శకంగా, జవాబుదారీతనంతో పరిష్కరిస్తాయి. పట్టాదారు పాస్‌పుస్తకం, రీసర్వే వంటి 14 రకాల సమస్యలకు ప్రత్యేక టేబుళ్లు అందుబాటులో ఉంటాయి. వీటిల్లో ఒక్క రోజు.. లేద నిర్దిష్ట వ్యవధిలో సమస్యలను పరిష్కరిస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు పెద్ద తలనొప్పిగా మారిన భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్‌లను తీసుకువచ్చింది. ఇప్పటికే జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ రెవెన్యూ క్లినిక్ భూ సమస్యల పరిష్కారంలో మంచి ఫలితాన్ని ఇవ్వడంతో, ఈ ప్రయోగాన్ని రాష్ట్రమంతా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. సీఎం ఆదేశాల మేరకు ఇకపై ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్‌ను ఏర్పాటు చేసి, ప్రజల అర్జీలకు పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు తీసుకోనున్నారు.దీనిలో భాగంగా గ్రీవెన్స్ డే అంటే ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, భూ తగాదాలు, ఇతర దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తారు. ఈ డెస్క్ ప్రతి సోమవారం వచ్చే అర్జీలతో పాటు, సాధారణంగా కలెక్టరేట్‌కు వచ్చే విన్నపాలను కూడా పర్యవేక్షిస్తుంది. పట్టాదారు పాస్‌పుస్తకం, 1/70, ఆర్ఓఆర్ , ఆర్ఓఎఫ్ఆర్ , రీసర్వే.. ఇలాంటి మొత్తం 14 రకాల సమస్యలుగా అర్జీలను విభజించాలి. ఈ ప్రకారం 14 టేబుళ్లు ఏర్పాటు చేసి, వాటివద్ద సిబ్బందిని ఉంచాలి. సమస్య ఏ విభాగానికి చెందినదో గుర్తించి, అర్జీదారుల్ని ఆ టేబుల్ వద్దకే పంపాలి.ప్రతి అర్జీకి ఒక ఆన్‌లైన్ నంబర్ కేటాయిస్తారు. దీనితో పాటు దరఖాస్తుదారుల ఫోన్, ఆధార్ నంబర్‌లను కూడా నమోదు చేస్తారు. అర్జీని స్వీకరించాక.. దాని పరిష్కారం ఎలా ఉంటుందో తెలిపే కార్యాచరణకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీని దరఖాస్తుదారుకు అందిస్తారు. ఈ కాపీలో సమస్య తీవ్రత, పరిష్కారమయ్యే సమయం వంటి వివరాలు ఉంటాయి.

# శ్రీశైలంలో భక్తులకు కష్టాలు తప్పినట్లే.. రెండు కీలక నిర్ణయాలు

అమరావతి :శ్రీశైలంలో మత ప్రచారాలను అడ్డుకోవడంతో పాటు, మద్యం, మాంసం అమ్మకాలను నియంత్రించాలని పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యార్థం కొత్త క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, హఠకేశ్వరం వద్ద పెద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని మండలి తీర్మానించింది. మొత్తం 47 తీర్మానాలకు ఆమోదం తెలిపారు. వరుస సెలవులు, వారాంతం కారణంగా భక్తుల రద్దీ పెరగడంతో అధికారులు ఆర్జిత సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. శ్రీశైలంలో మత ప్రచారాలను అడ్డుకోవడానికి, మద్యం, మాంసం అమ్మకాలను నియంత్రించడానికి పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. శ్రీశైలంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో పాలకమండలి ఛైర్మన్ రమేశ్ నాయుడు అధ్యక్షతన ఈవో నేతృత్వంల జరిగిన ఈ సమావేశంలో 47 అంశాలకు ఆమోదం లభించింది. భక్తుల సౌకర్యార్థం కొత్త క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, హఠకేశ్వరం దగ్గర పెద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని మండలి తీర్మానించింది. శ్రీశైలంలో అన్యమత ప్రచారాలను అరికట్టాలని పాలక మండలి నిర్ణయించింది. అలాగే, ఆలయ పరిసరాల్లో మద్యం, మాంసం అమ్మకాలను కఠినంగా నియంత్రించాలని ఆదేశించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, శ్రీశైలంలో కొత్త క్యూ కాంప్లెక్స్‌ను నిర్మించాలని ధర్మకర్తల మండలి తీర్మానించింది. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేందుకు ఈ నిర్మాణం అవసరమని మండలి భావించింది. దీంతో పాటు, హఠకేశ్వరం వద్ద విశాలమైన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించింది. ఇది వాహనాల రద్దీని తగ్గించి, భక్తులకు సౌకర్యంగా ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే ఆలయానికి సంబంధించి మరికొన్ని ముఖ్యమై నిర్ణయాలు తీసుకున్నారు.నంద్యాల జిల్లాలోని శ్రీశైలం పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. వరుస సెలవులు, వీకెండ్ కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాక పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో శ్రీశైలం వీధులన్నీ శివ నామ స్మరణతో మార్మోగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారి దర్శనం కోసం దేవస్థానానికి వస్తున్నారు. దేవస్థానం క్యూలైన్లు భక్తులతో నిండిపోతున్నాయి. మల్లన్న, భ్రమరాంబికల దర్శనానికి సుమారు 4 నుంచి 5 గంటల సమయం పడుతోందని చెబుతున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని,



అధికారులు ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చనలను తాత్కాలికంగా నిలిపివేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అధికారులు తెలియజేశారు. అటు మంత్రాలయం, మహానందిలో కూడా భక్తుల రద్దీ కనిపిస్తోంది. శ్రీశైలం మాత్రమే కాదు రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తోంది.. వరుస సెలవులు, వీకెండ్ కారణంగా భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు.

# రూ.4 కోట్ల విలువైన భూమి మాయం.. న్యాయం చేయాలని జేసీని కలిసిన వైఎస్ సునీత



అమరావతి :మాజీ మంత్రి వైఎస్ వివేకా కుమార్తె సునీత, తన తల్లి సౌభాగ్యమ్మ పేరు మీద ఉన్న 7.03 ఎకరాల భూమి అక్రమంగా బదలాయించబడిందని ఆరోపించారు. 2022 వరకు తల్లి పేరు మీదే ఉన్న ఈ భూములు అకస్మాత్తుగా మాయం కావడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ భూమి విలువ సుమారు రూ.4 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా కుమార్తె సునీత, తన భర్త రాజశేఖరరెడ్డితో కలిసి వైఎస్సార్ కడప జిల్లా ఇన్‌ఛార్జి జేసీ విశ్వేశ్వర నాయుడిని కలిశారు. తన తల్లి వైఎస్ సౌభాగ్యమ్మ పేరిట ఉన్న భూములను అక్రమంగా ఇతరులకు బదలాయించారని తెలిపారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. 2006లో కొనుగోలు చేసిన భూములు 2022 వరకు సౌభాగ్యమ్మ పేరు మీదే ఉన్నాయని, ఆ తర్వాత అవి కనిపించకుండా పోయాయని, తాము భూముల బదలాయింపునకు ఎటువంటి దరఖాస్తు చేయలేదని సునీత తెలిపారు.శుక్రవారం కడపలోని కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన సునీత, ఆమె భర్త రాజశేఖరరెడ్డి.. తన తల్లి సౌభాగ్యమ్మ పేరు మీద ఉన్న భూమి సంబంధించిన పత్రాలను, ఇతర ఆధారాలను జేసీ విశ్వేశ్వర నాయుడికి చూపించారు. పలువురు రెవెన్యూ అధికారులతో మాట్లాడిన జేసీ, ఈ విషయంలో విచారణ చేపట్టి, భూములను తిరిగి సౌభాగ్యమ్మ పేరు మీదకు బదలాయించడంతో పాటు, ఈ సమస్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ విషయంపై ఇప్పటికే కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్.. డిజిటల్, ఫోరెన్సిక్ విచారణకు ఆదేశించారని, ఆ నివేదిక కూడా త్వరలోనే వస్తుందని ఈ సందర్భంగా జేసీ వెల్లడించారు. ఈ అక్రమ బదలాయింపు వెనుక రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా విచారణ జరుగుతోంది. భూముల అక్రమ బదలాయింపు అనేది చాలా తీవ్రమైన విషయం. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సునీత కోరుతున్నారు.పులివెందులలో సౌభాగ్యమ్మ పేరిట 7.03 ఎకరాల భూమి ఉంది. ప్రస్తుతం దాని విలువ రూ.4 కోట్లు. పులివెందుల మండలం కె.వెలంవారిపల్లెలో 2006 ఫిబ్రవరిలో స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయంలో 4 సర్వే నంబర్లలో ఉన్న 7.03 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. 2022 వరకు ఈ భూములు సౌభాగ్యమ్మ పేరిటనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా ఈ భూముల మ్యుటేషన్ కోసం ప్రయత్నం చేయగా ఆ భూములు ఆమె పేరిట లేనట్లుగా వెలుగులోకి వచ్చింది. రికార్డులు పరిశీలించగా 2022 వరకు సౌభాగ్యమ్మ పేరిటే భూము లున్నాయి. సర్వే నంబరు 351/ఎ కింద ఉన్న 2.91 ఎకరాల భూమి సౌభాగ్యమ్మ పేరుతో పోలిన మరో మహిళ పేరు మీదకు మార్చినట్లు వెల్లడైంది.

# ప్రజలు, పర్యాటకులు అటువైపు వెళ్లొద్దు.. హెచ్చరించిన ఏపీ పోలీసులు



అమరావతి : ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యాటక ప్రాంతాలకు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని, అటవీ ప్రాంతాల్లోకి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటు వైపు వెళ్లొద్దని పర్యాటకులకు పోలీసులు సూచిస్తున్నారు. అయినా సరే వీకెండ్, సెలవుల కారణంగా అరకు, మారేడుమిల్లి వంటి ప్రాంతాలకు పర్యాటకుల రద్దీ కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు క్యూ కట్టారు. అరకు, చింతపల్లి, పాడేరు, మారేడుమిల్లి.. ఇలా పర్యాటకులతో కళకళలాడుతోంది. అయితే పర్యాటక ప్రాంతాలకు వెళ్లే ప్రజల్ని పోలీసులు అలర్ట్ చేశారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని.. అల్లూరి సీతారామరాజు జిల్లాకు వచ్చే పర్యాటకులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు అగ్రనేతలు మరణించడంతో సరిహద్దుల్లో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని గుర్తు చేశారు.ఇటీవల మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో, అలాగే ఒడిశాలోని కొంధమాల్ జిల్లా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు నాయకులు చనిపోయరన్నారు. అందుకే ఏవోబీ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగాయన్నారు. కాబట్టి అటవీ ప్రాంతంలోకి వెళ్లే పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతా దళాలపై దాడి చేసేందుకు మావోయిస్టులు మందుపాతరలు, ప్రెషర్ బాంబులు అమర్చినట్లు సమాచారం అందిందని.. ప్రస్తుతం, ఈ బాంబులను గుర్తించి తొలగించేందుకు.. అలాగే మావోయిస్టుల కదలికలను అడ్డుకునేందుకు కూంబింగ్ ఆపరేషన్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో, అటవీ ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులు, స్థానికులు జాగ్రత్తగా ఉండాలని.. అనవసరంగా అడవుల్లోకి వెళ్లొద్దని సూచించారు.మరోవైపు వీకెండ్, వరుస సెలవులతో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు పర్యాటకులు క్యూ కట్టారు. ఏజెన్సీలో ఎక్కడ చూసినా సందర్శకులతో సందడి వాతావరణం కనిపిస్తోంది. అనంతగిరి బొర్రా గుహలు నుంచి లంబసింగి వరకు పర్యాటకులు కనిపించారు. బొర్రా గుహలు, జలపాతాలు, అరకులోయ, మాడగడ మేఘాల కొండ, గిరిజన మ్యూజియం, చాపరాయి గెడ్డ, పాడేరు కాఫీ తోటలు, వంజంగి హిల్స్, కొత్తపల్లి జలపాతం, లంబసింగి ప్రాంతాల్లో పర్యాటకులతో రద్దీగా కనిపించాయి. ఏపీ నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా సందర్శకులు తరలివచ్చారు. అంతేకాదు వాహనాల రద్దీ కనిపించింది. ఈ నెల 25 నుంచి ఈ రద్దీ కనిపిస్తోంది.పార్వతీపురం మన్యం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కూడా పర్యాటకుల రద్దీ కనిపించింది. ఇటు మారేడుమిల్లి ప్రాంతంలో కూడా పర్యాటకులు సందడి చేశారు. అయితే మావోల యాక్టివిటీ ఉందనే హెచ్చరికలతో పోలీసులు పర్యాటకుల్ని అలర్ట్ చేశారు.

# ఇక దళారుల టెన్షన్ లేదు, అందుబాటులోకి లోకల్ మార్కెట్లు



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ.. మండల కేంద్రాల్లో లోకల్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా మధ్యవర్తుల ప్రమేయం తొలగి, రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులోకి వస్తాయి. ఈ విప్లవాత్మక మార్పు ఉద్యాన రంగానికి కొత్త ఊపునిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూరగాయలు, ఆకుకూరల సాగు చేసే రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 కిలోమీటర్లకు ఒకటి చొప్పున, ప్రధానంగా మండల కేంద్రాల్లో 'లోకల్ మార్కెట్లు' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం సాగు విస్తీర్ణంలో ఉద్యాన పంటల వాటా కేవలం 7 శాతం (సుమారు 11.91 లక్షల ఎకరాలు) మాత్రమే ఉంది. అయినప్పటికీ.. వీటి ద్వారా ఏటా 42.56 లక్షల టన్నుల దిగుబడి వస్తోంది. ఈ భారీ దిగుబడిని సరైన సమయంలో విక్రయించుకునే వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 36 రైతుబజార్లు ప్రధానంగా నగరాలు, పట్టణ ప్రాంతాలకే పరిమితమయ్యాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంత రైతులు తమ ఉత్పత్తులను తరలించడానికి రవాణా ఖర్చులు భరించలేక, స్థానికంగా ఉన్న దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది. కూరగాయలు త్వరగా పాడైపోయే స్వభావం కలవి కావడంతో, నిల్వ సౌకర్యాలు లేక రైతులు ఏ రోజుకారోజు విక్రయించాలనే ఒత్తిడికి లోనవుతున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో షెడ్ల కొరత, స్థలాభావం వంటి సమస్యల వల్ల అక్కడ కూరగాయల విక్రయాలు ఆశించిన స్థాయిలో సాగడం లేదు.ఈ సమస్యల పరిష్కారానికి మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని కోరింది. వర్సిటీ నిపుణులు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసే ఈ లోకల్ మార్కెట్లు జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులకు చేరువలో ఉండాలని వారు సూచించారు. దీనివల్ల రైతులకు రవాణా సులభతరం కావడమే కాకుండా, ప్రయాణికులు కూడా నేరుగా తాజా కూరగాయలను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే సక్సెస్ మోడల్స్‌గా నిలిచిన ఒంటిమామిడి, అంకాపూర్, జగిత్యాల, జహీరాబాద్ మార్కెట్లను ఈ సందర్భంగా ఉదహరించారు.ప్రభుత్వం ఈ మార్కెట్ల ఏర్పాటు ద్వారా మధ్యవర్తుల ప్రమేయాన్ని తొలగించి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన, తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయి. ఈ లోకల్ మార్కెట్లలో శీతలీకరణ యంత్రాలు, ప్రాసెసింగ్ కేంద్రాలను కూడా అనుసంధానం చేస్తే రైతులకు మరింత మేలు జరుగుతుంది. ఉద్యాన వర్సిటీ నివేదిక ఆధారంగా, కూరగాయలు అధికంగా పండే ప్రాంతాల్లో వెంటనే స్థల సేకరణ చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ కొత్త మార్కెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే తెలంగాణలో ఉద్యాన రంగం కొత్త పుంతలు తొక్కే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు వెళ్తున్నారా..?

హైదరాబాద్: హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో సరికొత్త స్లీపింగ్ పాడ్స్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. విమానాశ్రయ తరహాలో ఉండే ఈ పడక గదులు ప్రయాణికులకు తక్కువ ధరకే విలాసవంతమైన విశ్రాంతిని అందిస్తున్నాయి. ఇక్కడ మొత్తం 32 పడకలు ఉండగా.. మహిళలకు మరియు పురుషులకు విడివిడిగా కేటాయించారు. ధరల విషయానికొస్తే.. 2 గంటలకు రూ. 200 నుంచి ప్రారంభమై, ఒక రోజుకు రూ. 1200 వరకు ఉన్నాయి. న్యూ ఇయర్ , సంక్రాంతి పండుగల వేళ రైల్వే స్టేషన్లలో రద్దీ విపరీతంగా ఉన్న నేపథ్యంలో.. ఈ సౌకర్యం సరైన సమయంలో అందుబాటులోకి వచ్చిందని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మన దేశంలో సామాన్యుడి ప్రయాణం అంటేనే ముందుగా గుర్తొచ్చేది రైలు. అయితే.. రైలు రాక కోసం గంటల తరబడి ప్లాట్‌ఫారమ్ మీద వేచి ఉండటం ప్రయాణికులకు ఒక పెద్ద సమస్యగా మారింది. రైలు బయలు దేరే వేళల్లో కూడా మార్పులు ఎక్కువగా ఉంటాయి. ఎప్పుడు.. ఏ ట్రైన్ ఎంత ఆలస్యంగా వస్తుందో చెప్పలేని పరిస్థితి. అప్పటి వరకు ప్రయాణికులు ప్లాట్ ఫామ్ పైనే ఉండాలి. ఈ ఇబ్బందిని తొలగిస్తూ.. భారత రైల్వే అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్లను ఆధునీకరిస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో అత్యాధునికమైన స్లీపింగ్ పాడ్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.స్లీపింగ్ పాడ్స్ అనేవి చిన్న గది తరహాలో ఉండే పడకలు. సాధారణ రైల్వే వెయిటింగ్ హాల్‌లో అందరి మధ్య కూర్చోవడానికి ఇష్టపడని వారు.. ఏకాంతంగా విశ్రాంతి తీసుకోవాలని కోరుకునే వారికి ఇవి వరం. మొదట జపాన్ దేశంలో ప్రాచుర్యం పొందిన ఈ పద్ధతిని ఇప్పుడు మన దేశంలోని ముంబై, గుంటూరు వంటి స్టేషన్ల తర్వాత ఇప్పుడు చర్లపల్లిలోనూ ప్రవేశపెట్టారు.చర్లపల్లి స్లీపింగ్ పాడ్స్ విషయానికి వస్తే.. ఇక్కడ మొత్తం 32 సింగిల్ బెడ్‌లు ఉన్నాయి. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా సమాన సంఖ్యలో వీటిని కేటాయించారు. ప్రతి పాడ్‌లోనూ మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, రీడింగ్ లైట్లు, గాలి వెలుతురు కోసం చిన్నపాటి ఫ్యాన్లు ఉంటాయి. మధ్యతరగతి ప్రయాణికులకు భారం కాకూడదనే ఉద్దేశంతో రైల్వే శాఖ తక్కువ ధరలనే నిర్ణయించింది. మీరు ఎంత సమయం విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారో దానికి తగ్గట్లుగా చెల్లించవచ్చు. దీనికి సంబంధించి దక్షిణ మధ్య రైల్వే ఓ వీడియోను తన సోషల్ మీడియా ఖాతా ఎక్స్ లో పోస్ట్ చేశారు.

| సమయం | ధర (రూపాయలలో) |
|---|---|
| 2 గంటలకు | రూ. 200 |
| 6 గంటలకు | రూ. 400 |
| 12 గంటలకు | రూ. 800 |
| 24 గంటలకు (ఒక రోజు) | రూ. 1200 |

ప్రస్తుతం నూతన సంవత్సర వేడుకలు , సంక్రాంతి పండుగలు దగ్గరపడుతుండటంతో రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగకు ఊళ్లకు వెళ్లే వారితో ప్లాట్‌ఫారమ్‌లు కిక్కిరిసిపోతున్నాయి. సరిగ్గా ఇలాంటి రద్దీ సమయంలోనే చర్లపల్లిలో స్లీపింగ్ పాడ్స్ అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైళ్లు ఆలస్యమైనా లేదా కనెక్టింగ్ రైళ్ల కోసం వేచి చూడాల్సి వచ్చినా.. చిన్న పిల్లలతో ప్రయాణించే వారికి , వృద్ధులకు ఈ పాడ్స్ సురక్షితమైన ఆశ్రయంగా నిలుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో సికింద్రాబాద్, నాంపల్లి , కాచిగూడ స్టేషన్లపై రద్దీని తగ్గించడానికి చర్లపల్లిని నాలుగో ప్రధాన రైల్వే టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తున్నారు.ఈ స్లీపింగ్ పాడ్స్ వద్ద 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారు. మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను భద్రపరుచుకోవడానికి డిజిటల్ లాకర్లు, 24 గంటల పాటు వేడి నీటి సదుపాయంతో కూడిన శుభ్రమైన బాత్‌రూమ్‌లు ఉన్నాయి. చిన్నపాటి స్నాక్స్ బార్‌తో పాటు హై స్పీడ్ వైఫై కూడా అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో సురక్షితమైన వసతి. ఈ ఆధునిక మార్పులతో చర్లపల్లి స్టేషన్ త్వరలోనే విమానాశ్రయాన్ని తలపించేలా మారబోతోంది.

# పట్టణ పోరుకు సర్కార్ సై.. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు నగారా?



హైదరాబాద్:తెలంగాణలో రాజకీయ వేడి రాజుకోనుంది. పంచాయతీ ఎన్నికల్లో సక్సెస్ అయిన కాంగ్రెస్.. ఇప్పుడు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి రెండో వారం నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఓటర్ల జాబితా తయారీ, వార్డుల విభజన వేగవంతం కానుంది. అభివృద్ధి పనులతో పాటు ఎన్నికల వ్యూహాలతో కాంగ్రెస్ దూసుకుపోతోంది. తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కనుంది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలఎన్నికలకు సమరశంఖం పూరిచేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థుల వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభం కాకముందే.. అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నట్లు తెలిసింది. ఇందుకోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు పంపింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగియడంతో ప్రస్తుతం ఇవి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. మరోవైపు.. హైదరాబాద్ (%+ఎవీజ%), ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనుంది. ఈ నేపథ్యంలో గడువు ముగిసిన, ముగియనున్న అన్ని సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే.. హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్.. తాజాగా ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి మొత్తం 8 కార్పొరేషన్లు, 125 మున్సిపాలిటీలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాయి. గడువు ఏప్రిల్ వరకు ఉన్న ఖమ్మం, వరంగల్ వంటి కొన్ని చోట్ల మాత్రం ప్రస్తుతానికి మినహాయింపు ఉండవచ్చు.ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. జనవరి రెండో వారం నాటికి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసేలా కార్యాచరణ రూపొందించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. క్షేత్రస్థా యిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడంతో పాటు, రాబోయే సాధారణ ఎన్నికలకు ముందే పట్టణ ఓటర్ల మొగ్గు ఎటువైపు ఉందో తెలుసుకోవడానికి ఈ ఎన్నికలను అధికార పార్టీ ఒక 'సెమీఫైనల్'గా భావిస్తోంది.మరోవైపు.. ఎన్నికలకు ముందే ఓటర్లను ఆకట్టుకునేలా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధుల వర్షం కురిపిస్తోంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అక్టోబరులోనే రూ. 2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన అన్ని పట్టణ సంస్థల్లో సుమారు 2,432 అభివృద్ధి పనులు ఈ నిధులతో జరగనున్నాయి. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయించి జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఇలా ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు ఎన్నికల వ్యూహాలతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పోరుకు సర్వం సిద్ధం చేస్తోంది.

# మహిళలకు 'మొబిలిటీ కార్డు'.. ఇక ఆధార్ అవసరం లేదు, ఎలా పని చేస్తుందంటే..?




హైదరాబాద్: తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. మహాలక్ష్మి పథకం లబ్ధిదారులైన మహిళలకు కామన్ మొబిలిటీ కార్డులు జారీ చేయనున్నారు. ఈ కార్డులు కేవలం ఉచిత ప్రయాణానికే కాకుండా, నగదు లోడ్ చేసుకుని ఇతర రవాణా సేవలకు, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు కూడా ఉపయోగపడతాయి. డేటా ఆధారిత పాలనతో రవాణా వ్యవస్థలో పారదర్శకత పెరగనుంది.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ.. అత్యాధునిక సాంకేతికతను జోడించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పౌరులందరికీ 'స్మార్ట్ కార్డులు' పంపిణీ చేయాలనే ఆలోచనలో ఉన్న సర్కారు.. తొలి దశలో 'మహాలక్ష్మి' పథకం కింద ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళల కోసం ప్రత్యేకంగా కామన్ మొబిలిటీ కార్డులను జారీ చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్.. భవిష్యత్తులో కేవలం రవాణాకే పరిమితం కాకుండా డిజిటల్ గవర్నెన్స్‌కు కీలక వేదికగా మారనుంది. ఈ కార్డుల రూపకల్పన కోసం ప్రభుత్వం ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తో ఒప్పందం కుదుర్చుకుంది.గతేడాది ప్రారంభమైన మహాలక్ష్మి పథకం మహిళా సాధికారతలో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇప్పటివరకు సుమారు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు జరగగా.. ప్రభుత్వం రూ. 8,500 కోట్ల విలువైన టికెట్లను భరించింది. అయితే, ప్రస్తుత విధానంలో ఆధార్ కార్డు చూపించి 'జీరో టికెట్' తీసుకోవడం వల్ల కండక్టర్లు, ప్రయాణికుల మధ్య పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆధార్‌లో ఫోటోలు స్పష్టంగా లేకపోవడం, నకిలీ కార్డుల వినియోగం, పొరుగు రాష్ట్రాల మహిళలతో గుర్తింపు సమస్యలు వంటి కారణాలతో నిత్యం ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎంసీ అనేది కేవలం ఒక బస్సు పాస్ మాత్రమే కాదు. ఇది ఒక మల్టీ-పర్పస్ డిజిటల్ వాలెట్. ఈ కార్డు కలిగి ఉన్న మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ట్యాప్ చేయడం ద్వారా ఉచితంగా ప్రయాణించవచ్చు. అంతేకాకుండా, ఇందులో నగదును లోడ్ చేసుకుని మెట్రో రైలు, ఎంఎంటీఎస్ వంటి ఇతర రవాణా సేవలకు కూడా వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో రేషన్ కార్డు, ఆరోగ్య సేవలు, ఇతర ప్రభుత్వ పథకాలను కూడా ఈ కార్డుకే అనుసంధానం చేయాలనేది ప్రభుత్వ భారీ లక్ష్యం. దీనివల్ల ప్రయాణికులకు ఆధార్ కార్డును ప్రతిసారీ వెంట తీసుకెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.ఈ స్మార్ట్ కార్డుల ద్వారా లభించే అతిపెద్ద ప్రయోజనం 'డేటా ఆధారిత పాలన'. ప్రస్తుతం ఏ రూట్లలో మహిళల రద్దీ ఎక్కువగా ఉందో ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు లేవు. సీఎంసీ అమల్లోకి వస్తే, ప్రతి ప్రయాణం డిజిటల్‌గా రికార్డ్ అవుతుంది. ఫలితంగా మహిళలు ఏ సమయాల్లో, ఏ రూట్లలో ఎక్కువగా ప్రయాణిస్తున్నారో తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రద్దీ ఉన్న ప్రాంతాల్లో మరిన్ని బస్సులను ఏర్పాటు చేసి, తక్కువ రద్దీ ఉన్న చోట సర్దుబాటు చేయడం ద్వారా ఆర్టీసీకి నష్టాలు తగ్గించవచ్చు. అక్రమ టికెట్ల జారీకి అడ్డుకట్ట పడటంతో పాటు, రవాణా వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది.ముందుగా మహిళలతో ప్రారంభించి, క్రమంగా రాష్ట్ర ప్రజలందరికీ ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తేవడం ద్వారా తెలంగాణ డిజిటల్ విప్లవానికి నాంది పలకనుంది. ఒకే కార్డుతో బస్సు, మెట్రో, షాపింగ్, ప్రభుత్వ సేవలను పొందే అవకాశం రావడం తెలంగాణ రవాణా, సామాజిక రంగంలో ఒక 'గేమ్ ఛేంజర్'గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# జీహెచ్ఎంసీ డిజిటల్ విప్లవం.. ఈ యాప్‌లో ఫిర్యాదు చేస్తే చాలు, మీ వద్దకే అధికారి..!

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) శివారు మున్సిపాలిటీల విలీనం తర్వాత పౌర సేవలను ప్రజల ముంగిటకే చేరవేసేందుకు 'మై జీహెచ్ఎంసీ' మొబైల్ యాప్‌ను ఆధునీకరిస్తోంది. ఈ యాప్ ద్వారా ప్రజలు తమ పరిధిలోని సమస్యలపై ఫిర్యాదు చేయడంతో పాటు, ఆస్తిపన్ను చెల్లింపులు, భవన నిర్మాణ అనుమతుల వంటి పూర్తిస్థాయి సేవలను స్మార్ట్‌ఫోన్ ద్వారానే పొందవచ్చు .హైదరాబాద్ మహానగర విస్తరణ, శివారు మున్సిపాలిటీల విలీనం తర్వాత పౌర సేవలను ప్రజల ముంగిటకే చేరవేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిజిటల్ వ్యవస్థను సిద్ధం చేస్తోంది. విలీనమైన 27 స్థానిక సంస్థల పరిధిలోని ప్రజలకు పాత నగరం తరహాలోనే వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా 'మై జీహెచ్ఎంసీ' మొబైల్ యాప్‌ను ఐటీ విభాగం ఆధునీకరిస్తోంది. కొత్త డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పూర్తి కావడంతో.. సాంకేతిక మార్పుల ద్వారా క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.ప్రస్తుతం ఈ యాప్‌లో పాత జీహెచ్ఎంసీ పరిధిలోని 150 డివిజన్ల వివరాలు మాత్రమే అందుబాటులో ఉండగా, తాజాగా విలీనమైన 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వివరాలను కూడా సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేశారు. శివారు ప్రాంతాల ప్రజలు తమ పరిధిలోని




సమస్యలపై ఫిర్యాదు చేస్తే.. ఆ సమాచారం నేరుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు చేరేలా ఏర్పాట్లు చేశారు. అయితే వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడానికి, ఫిర్యాదు అందిన వెంటనే కమిషనర్‌తో పాటు బాధ్యుడైన విభాగపు అధికారికి కూడా సమాచారం వెళ్లేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నారు. ఇందుకోసం కొత్త డివిజన్ల సరిహద్దులను 'జియో ఫెన్సింగ్' చేయాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.ప్రజలు ఈ యాప్ ద్వారా దాదాపు అన్ని విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. రోడ్లపై గుంతలు, డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల సమస్యలు, నాలాల పూడికతీత మరియు చెత్త సేకరణ, ఆహార కల్తీ, జనన-మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం, దోమల నివారణ, అక్రమ కట్టడాలు, పార్కింగ్ సమస్యలు, సెల్లార్ల దుర్వినియోగం, హోర్డింగుల నియంత్రణ, వీధి దీపాల నిర్వహణ, వీధి కుక్కల బెడద, ఆస్తిపన్ను చెల్లింపులు, ట్రేడ్ లైసెన్సుల జారీ వంటివి చేయనున్నారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర్ణన్ తెలిపిన వివరాల ప్రకారం.. త్వరలోనే కేవలం ఫిర్యాదులే కాకుండా ఆస్తిపన్ను చెల్లింపులు, భవన నిర్మాణ అనుమతుల స్థితిగతులు వంటి పూర్తిస్థాయి పౌర సేవలను శివారు ప్రాంతాలకు కూడా ఈ యాప్ ద్వారా విస్తరిస్తారు. దీనివల్ల ప్రజలు మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా.. తమ స్మార్ట్‌ఫోన్ ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవచ్చు. గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్లలో అందుబాటులో ఉన్న ఈ యాప్, పారదర్శకమైన పాలనకు ఒక వారధిలా పనిచేయనుంది.

# Zelensky To Meet Trump On Sunday As US President Insists On Final Say Over Peace Plan



Ukrainian President Volodymyr Zelenskyy announced on Friday that he intends to meet U.S. President Donald Trump in Florida on Sunday, in what could mark a pivotal moment in ongoing efforts to end the war between Russia and Ukraine.The meeting, reported by CNN, is being framed as part of a broader diplomatic push to finalize a peace plan that has been under negotiation for months. Zelenskyy told reporters that while the encounter could help move discussions closer to a settlement, expectations should remain tempered, as no immediate breakthrough or final agreement is likely. Instead, the focus will be on resolving as many outstanding issues as possible.Central to these talks is a 20-point peace plan jointly developed by U.S. and Ukrainian officials. Zelenskyy revealed that the plan is already 90 per cent complete, with only a handful of unresolved points remaining.He emphasised that discussions with Trump would revolve around securing long-term guarantees for Ukraine's security and clarifying the role of allied nations in ensuring stability once the war concludes. These guarantees are seen as critical to deterring future Russian aggression and providing Ukraine with a sustainable framework for peace.Despite Zelenskyy's optimism, CNN noted that the White House has not yet confirmed the proposed meeting. This uncertainty underscores the delicate nature of the negotiations, which come amid renewed diplomatic activity. Kyiv has signalled a willingness to revisit issues that previously stalled talks, suggesting a more flexible approach in hopes of achieving progress.Earlier on Friday, Zelenskyy posted on X that Ukraine and the U.S. had agreed to hold a high-level meeting soon, adding that significant decisions could be made before the New Year. "We have agreed on a meeting at the highest level - with President Trump in the near future. A lot can be decided before the New Year," he wrote.These developments follow a series of consultations held on Thursday, during which Zelenskyy met Trump's special envoy Steve Witkoff and Trump's son-in-law Jared Kushner. According to Zelenskyy, several documents forming part of the broader peace framework are nearly finalised, while others are already fully prepared.The Ukrainian leader has described the 20-point draft plan as the principal framework for ending the war and rebuilding Ukraine.Trump, however, has struck a more cautious tone. In an interview with Politico, he bluntly remarked that Zelenskyy has little leverage without Washington's backing. "He doesn't have anything until I approve it," Trump said, though he added that he believed the talks could be productive.While predicting a constructive meeting, Trump suggested he remains unconvinced by Kyiv's proposals until he reviews them in detail. He also hinted at his intention to speak with Russian President Vladimir Putin soon, saying, "I think it's going to go good with him. I think it's going to go good with Putin."The peace plan itself envisions Ukraine receiving firm security guarantees, but thorny issues remain unresolved. Chief among them are territorial disputes, with Moscow continuing to demand that Kyiv cede land, and the question of control over the occupied Zaporizhzhia nuclear power plant. Both matters are expected to require further negotiation before any comprehensive settlement can be reached.

# BJP–Shinde Sena Finalise Seat-Sharing For BMC Polls: BJP To Contest On 140, Shiv Sena Gets 87

The Bharatiya Janata Party and Eknath Shinde's Shiv Sena have agreed on a Brihanmumbai Municipal Corporation seat-sharing plan after several days of talks. Sources said the BJP will contest 140 wards, while the Shinde-led Sena will field candidates in 87 wards for the BMC elections.The arrangement has been decided among Mahayuti partners and aims to project unity before voting. Internal discussions within the alliance reportedly focused on balancing strength in Mumbai, where the BMC elections are seen as a key test for both parties and their local leadership.Before this final formula, BJP and Shinde Sena leaders held a series of long meetings over seat distribution. Reports had suggested unrest within the alliance, yet both parties publicly rejected those claims. According to sources, an agreement on 200 seats came first, with negotiations continuing over the remaining 27 seats.Tension reports also prompted Maharashtra Chief Minister Devendra Fadnavis to intervene earlier and support Shinde's Shiv Sena. Fadnavis had asked BJP leaders not to criticise the ally in public. While addressing journalists on Friday, Fadnavis again stressed the strength of the partnership and played down talk of rifts. "The BJP and Shiv Sena are united. Everything is going on smoothly. We do not need to formally announce an alliance," he said earlier in the day.The seat-sharing decision for the BMC elections comes after Mahayuti's strong run in recent local polls in Maharashtra. The alliance, which also includes Deputy Chief Minister Ajit Pawar's Nationalist Congress Party, performed well in municipal council and nagar panchayat elections. Voting for these bodies happened in two stages, on December 2 and December 20.Results declared by the Maharashtra State Election Commission showed the BJP ahead of its partners in those local contests. The numbers for municipal president posts across the state were announced along with figures for other parties and independents. The detailed break-



down from the SEC is given below in tabular form for clarity.

| Party | Municipal president posts won |
|---|---|
| Bharatiya Janata Party (BJP) | 117 |
| Shiv Sena | 53 |
| Nationalist Congress Party (NCP) | 37 |
| Congress | 28 |
| Shiv Sena (UBT) | 9 |
| NCP (SP) | 7 |
| Independents | 5 |
| Unrecognised registered parties | 28 |

The Brihanmumbai Municipal Corporation vote is scheduled for January 15, in line with other municipal corporations in Maharashtra. Counting of ballots is set for January 16, under the supervision of the Maharashtra State Election Commission. The pact between BJP and Shinde Sena is expected to shape campaign strategy across Mumbai's wards.With seat-sharing settled and recent local poll results favouring Mahayuti partners, the alliance enters the BMC elections with a clear division of responsibilities. Leaders now shift focus from negotiations to campaigning, as parties attempt to convert organisational strength and earlier municipal gains into control of Mumbai's civic body.

# BJP Wins Thiruvananthapuram Mayor Rewriting Kerala Civic Politics



The BJP has entered a new phase in Kerala politics after securing its first mayoral post in Thiruvananthapuram, ending almost 40 years of Left control in the city corporation. VV Rajesh's election as mayor signals a clear shift in urban politics and party strength in the state capital.Rajesh won the mayoral election at the Thiruvananthapuram Corporation office with 51 votes in the 101-member council, after securing support from one Independent councillor. The election was held for 100 seats because polling did not take place in one Vizhinjam ward, but the halfway mark was comfortably crossed.The BJP had already emerged as the single largest group in the Thiruvananthapuram Corporation by winning 50 of the 101 wards in the recent local body polls. With Rajesh, a BJP state secretary, becoming mayor, the party now heads the civic body in the Kerala capital for the first time.The mayoral contest saw LDF candidate P Sivaji receive 29 votes, while UDF nominee K S Sabarinathan secured 19 votes. Two votes were ruled invalid, and one councillor chose not to vote. This result marked a rare setback for the Left in a corporation it had controlled for decades.Across Kerala's six municipal corporations, the broader picture remained mixed for all fronts. The UDF won four corporations, the BJP captured Thiruvananthapuram, and the LDF retained one. The BJP and LDF thus finished with one corporation each, while the UDF held the numerical edge in mayoral positions.Senior BJP leaders, including state president Rajeev Chandrasekhar, former Union minister V Muraleedharan and former state president K Surendran, were present at the Corporation office during the voting. Rajesh later took the oath of office as mayor, while third-time councillor G S Asha Nath, a woman leader, was chosen as deputy mayor.The detailed mayoral outcomes across the six municipal corporations are shown below.

| Corporation | Front | Mayor |
|---|---|---|
| Thiruvananthapuram | BJP | VV Rajesh |
| Kollam | UDF | A K Hafeez |
| Kochi | UDF | V K Minimol |
| Thrissur | UDF | Dr Niji Justin |
| Kannur | UDF | P Indira (mayor-designate) |
| Kozhikode | LDF | Not specified |

Local shifts beyond BJP Kerala mayoral victory

The LDF, despite losing Thiruvananthapuram, kept its influence in other regions by winning most wards in Kozhikode Corporation. In Thrissur, UDF leader Dr Niji Justin became mayor, but the result sparked internal trouble after councillor Lali James alleged being denied the post because of bribery by party leaders.In Kollam Corporation, UDF councillor A K Hafeez was elected mayor, while in Kochi, four-time councillor V K Minimol took charge. In Kannur Corporation, UDF candidate P Indira is set to assume the mayor's post, strengthening the front's presence in northern and central Kerala city administrations.Beyond corporations, another turning point came from Pala municipality, where 21-year-old Diya Binu Pulikkankandam became the youngest municipal chairperson in Kerala. Diya, her father Binu and uncle Biju contested as Independents, then backed the UDF, ending the long-held grip of Kerala Congress (Mani) in its traditional Pala stronghold.The BJP also recorded gains outside the capital by winning control in the municipalities of Tripunithura and Palakkad. Together with the Thiruvananthapuram mayoral win on Dec 26, 2025, these results underline the party's gradual rise in local governance, while the UDF and LDF still retain strongholds across other urban centres.

# New Year 2026: No Drug Policy In Hyderabad!




In under hundred hours from now, the world will be welcoming New Year 2026, and this stage is being set for the celebration activities across the globe. Similar scenario is being observed in Hyderabad as the city prepares for bashing New Year celebration.Hyderabad Police have stepped up security and enforcement measures ahead of New Year celebrations, announcing a strict Zero Drugs policy across the city. City Police Commissioner V C Sajjanar said special forces have been deployed to ensure celebrations remain safe, disciplined, and drug free, with a strong focus on prevention rather than reaction.All pubs, hotels, restaurants, and party venues will be placed under special surveillance during the New Year period. Private parties being hosted at service apartments, hostels, and other closed venues will also be monitored closely.As part of the regulations, all pubs and restaurants have been instructed to shut operations by 1:00 AM without exception. Authorities warned that any violations of these rules would invite strict action, including cancellation of licenses and legal proceedings.Police have also intensified monitoring of individuals with past records related to drug peddling and consumption. Known offenders are already on the radar, and surprise checks will be conducted to prevent any illegal activities. To manage the expected surge of revelers, security arrangements will be strengthened at key locations across the city.Check posts and barricades will be heavily reinforced at major hubs such as Maitrivanam, Necklace Road, Tank Bund, and KBR Park. The police have urged citizens to cooperate with enforcement teams and celebrate responsibly, emphasizing that public safety remains the top priority during New Year festivities.

# Delhi Police Arrest 285, Seize Weapons, Liquor and Drugs Ahead of New Year

Under Operation Aaghat 3.0, police teams carried out coordinated raids across sensitive pockets of the capital, resulting in hundreds of arrests and large-scale seizures of illegal weapons, liquor, drugs and stolen property.The action, police said, was designed to ensure that revellers can welcome the New Year without fear of crime or disruption.According to police officials, at least 285 accused were arrested during the intensified drive in South East Delhi alone. The arrests were made under multiple legal provisions, including the Arms Act, Excise Act, NDPS Act and Gambling Act.In addition to the arrests, 504 individuals were detained as a preventive measure to curb any potential law and order issues during the celebrations.The crackdown led to significant recoveries. Police seized 21 illegal weapons, including country-made pistols, along with 20 live cartridges and 27 knives. Large quantities of illicit liquor were also recovered, with over 12,000 quarters seized from various locations.Narcotics were another major focus of the operation. Around 7 kg of cannabis, including 6 kg of ganja, was recovered, while cash worth approximately Rs 2.5 lakh was seized from different accused.Police said that 116 habitual offenders, commonly referred to as bad characters, were taken into custody as part of the drive. Ten individuals involved in property-related crimes were also arrested.The operation also targeted vehicle theft networks to ensure smooth movement for citizens during the festive period. Five auto-lifters were arrested, while 231 two-wheelers and one four-wheeler were seized during the raids. Crackdowns on illegal gambling resulted in the recovery of around Rs 2.3 lakh in cash. Police also recovered approximately 210 stolen or lost mobile phones during the operation.Apart from arrests and seizures, a total of 1,306 individuals were rounded up under preventive action as part of the security measures ahead of New Year celebrations.Police officials said such intensified operations will continue to maintain public safety and deter criminal activity during the festive season.

# $3K and Flight Ticket: US Gives Bumper Offer, But...



State government has started to take a way of action with order to international immigration policy and they are back on the job now. The United States government has announced a new voluntary departure initiative aimed at undocumented immigrants, offering a financial incentive to those who choose to leave the country on their own.Under this programme, individuals who register through the CBP Home mobile application and agree to self deport before December 31 will be provided three thousand dollars in cash along with a free flight to their home country. This amount is a temporary increase from the earlier one thousand dollar assistance, introduced to encourage quicker participation. According to officials from the Department of Homeland Security, a large number of people have already opted for voluntary departure in recent months.Authorities believe that offering higher cash support and travel assistance will make self deportation a more practical option compared to forced removals, which involve detention, legal proceedings, and higher costs for the government.Those who leave voluntarily through the official process may also receive relief from certain civil fines linked to immigration violations. At the same time, officials have made it clear that individuals who ignore this opportunity could face strict enforcement actions, including arrest, deportation, and possible bans on re entering the United States in the future.The enhanced incentive is available only for a limited period. Once the deadline passes, the programme is expected to revert to earlier terms, with tougher enforcement measures taking priority.

# How was 2025 For NRIs? Is It Good Or A Mixed Bag!



The year 2025 has been a largely volatile one for the Indian population in the United States with many new regulations coming in after the onset of the Donald Trump administration.The year 2025 has turned out to be unexpectedly challenging for NRIs across the globe, throwing several curveballs that have disrupted their personal and professional lives.What began with optimism quickly shifted as changing immigration policies, economic uncertainty, and geopolitical tensions started affecting overseas Indians in major countries like the United States, Canada, the UK, and Australia.Stricter visa norms and delays in work permits created anxiety among students and professionals alike. Many skilled workers faced job insecurity due to layoffs in the tech and corporate sectors, forcing families to rethink long term plans.Rising living costs, high rents, and inflation further added to the pressure, making it harder for NRIs to maintain the lifestyle they once enjoyed abroad.Students were not spared either. Increased tuition fees, reduced part time work opportunities, and tighter post study work rules made overseas education a stressful experience. At the same time, frequent policy changes kept everyone on edge, with little clarity about future prospects.Emotional challenges also surfaced, as prolonged uncertainty affected mental well being and family stability. Despite these hurdles, NRIs continue to show resilience, adapting to changing circumstances and exploring alternative paths, including returning to India or moving to more stable regions.Overall, 2025 has been a year of tough lessons, testing patience, adaptability, and hope within the global Indian community.

# F1 Nightmare Got Worse: What's Happening?




The United States immigration authorities have started to largely clampdown on the regulations for the international population. Now this is showing serious repercussions on multiple categories for the Indian population.Indian students planning to travel to the United States on an F1 visa are being urged to exercise extreme caution, as recent developments indicate growing travel risks and possible academic disruptions.According to reports, students who leave the US during semester breaks or before their course completion may face unexpected hurdles while re entering the country. Increased scrutiny at ports of entry, extended administrative processing, and sudden visa related delays are emerging as major concerns.One of the biggest risks highlighted is the possibility of missing the start of the next semester. Even students with valid visas, I 20 forms, and university approvals are reportedly facing secondary inspections and prolonged questioning. In some cases, students are asked to provide additional documentation related to finances, academic intent, and course relevance. Any mismatch or delay in verification can lead to temporary refusal or extended waiting periods outside the US.Universities are also advising students to avoid non essential travel, especially those nearing graduation or transitioning to OPT. Missing the semester start date can lead to serious consequences, including deferral, loss of status, or complications with future visa applications.or Indian students, this situation adds stress to an already complex immigration process. Experts strongly recommend consulting international student offices before making travel plans and staying updated with official advisories. In the current climate, caution and careful planning are crucial to avoid academic and immigration setbacks.

